keratam.in
www.digital.keratam.in
కెరటం
ఆదివారం, 07 మే 2023
పేజీలు 08

# జూన్ 10న జాతీయ లోక్ అదాలత్

- లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి
- ఎక్కువ కేసుల పరిష్కారం కోసం కృషి చేయాలి
- ప్రమాద బాధితుల కేసులలో కక్షిదారులకు న్యాయం జరగాలి
- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి

2



## డిజిటలైజేషన్‌కు వివరాలు

# సేకరించాలి

- కంపెనీ వ్యాప్తంగా ఉన్న 42వేల కార్మికుల నామినేషన్లు స్వీకరించాలి
- సిపిఆర్ఎంఎస్-ఎన్ఈ పెండింగ్ ధరఖాస్తులను పూర్తి చేయాలి
- పెండింగ్ డిపెండెంట్ ఎంప్లాయ్మెంట్ కేసులను త్వరగా పరిష్కరించాలి
- జిఎం పర్సనల్ వెల్ఫేర్ అండ్ ఆర్‌సి కె.బసవయ్య
- 'సిఎంపిఎఫ్', 'సిపిఆర్ఎంఎస్', 'కార్పొరేట్ సాలరి అకౌంట్'పై వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష
- హాజరైన అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు



**శామ్, మే06(కెరటం ప్రతినిధి)**

సింగరేణి ప్రధాన కార్యలయం కాన్ఫరెన్స్ హాల్ నందు శనివారం సాయంత్రం 4.30 గ.లకు అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిఎం పర్సనల్ వెల్ఫేర్ అండ్ ఆర్‌సి కె బసవయ్య సమీక్షా సమావేశం నిర్వహించారు. జిఎం పర్సనల్ వెల్ఫేర్ కె. బసవయ్య మాట్లాడుతూ... సిఎంపిఎఫ్ వివరాల డిజిటలైజేషన్ కొరకు కంపెనీ వ్యాప్తంగా ఉన్న 42వేల కార్మికుల డిపెండెంట్, నామినేషన్, ఆధార్, పాన్, సెల్ నుంబార్ వంటి వివరాలు సేకరించి ఎస్‌ఏపిలో పొందుపర్చాలని అలాగే రివైజ్డు నామినేషన్ పత్రాలను సిఎంపిఎఫ్ అధికారుల నుండి ఆమోదం పొందే విధంగా అందరూ కార్మికుల నుండి నామినేషన్లు సేకరించాలని అన్నారు.

సిపిఆర్ఎంఎస్-ఎన్ఈ పధకంలో సభ్యత్వం పొందిన 10వ వేజీ బోర్డు విశ్రాంత కార్మికుల వివరాలు సింగరేణి వెబ్ పోర్టల్‌లో పొందు పర్చి నిర్ణీత సమయంలో సిపిఆర్ఎంఎస్-ఎన్ఈ ధరఖాస్తులను పథకం గైడ్ లైన్స్ ప్రకారం పూర్తి చేయాలని, దీనికి సంబంధించిన సిపిఆర్ ఎంఎస్ వెబ్ అప్లికేషన్ ఫేస్ – 8 ఏర్పాటు చేయబడినదని, మైన్ / డిపార్ట్మెంట్లలో వారి వారి కాంట్రి బ్యూషన్ వివరాలు సరిగా పరిశీలించి ధృవీకరించుకున్న తరువాత వారి వివరాలు నమోదు చేయాలని, ఆధార్, పాన్ వివరాలు, భార్య / భర్త యొక్క ఉద్యోగ వివరాలు సరిచూసుకోవాలని ఆదేశించారు. ఫేస్ – 8 సిపిఆర్ఎంఎస్ వెబ్ అప్లికేషన్ ఈనెల 08వ తేదీన పూర్తిగా ఆపివేయబడుతుందని, ఆలోగా పెండింగ్ ధరఖా స్తులను పూర్తి చేయాలని ఆదేశించారు. అదే విధంగా డిపెం డెంట్ ఎంప్లాయ్మెంట్, ఎల్ఎస్‌పి కేసులను క్షుణ్ణంగా ఏరియా లెవెల్‌లో పరిశీలన చేసి పంపి ఆలస్యం జరుగ కుండా చూసుకోవాలని, పెండింగ్ డిపెండెంట్ ఎంప్లా య్మెంట్ కేసులను త్వరగా పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

సింగరేణిలో పనిచేసే కార్మికులు, అధికారులందరూ తమ బ్యాంకు అకౌంట్లను కార్పోరేట్ శాలరీ ప్యాక్కేజీ అకౌంట్' గా వెంటనే మార్చుకోవాలని, తద్వారా 40 నుండి 62 లక్షల ప్రమాద బీమా స్కీమ్' ప్రయోజనాలు పొందవచ్చని సంస్థ జిఎం పర్సనల్ వెల్ఫేర్ శ్రీ కె. బసవయ్య గారు తెలిపారు. ఈ స్కీమ్ కోసం ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరంలేదని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ తమ వద్ద పనిచేసే కార్మికులకు, అధికారులకు నెలవారి జీతాలను 'స్టేట్ బ్యాంక్ ఆఫ్ 'ఇండియా', 'యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' తదితర బ్యాంకుల ద్వారా చెల్లిస్తోందని, 'స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' వారి పథకం ప్రకారం 40 నుండి 50 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ వర్తిస్తుందని, 'యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' వారి పథకం ప్రకారం 40 నుండి 62 లక్షల రూపాయల వరకు ఇన్సూరెన్స్ వర్తిస్తుందన్నారు. అలాగే 'కెనరా బ్యాంకు', 'ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్' 'ఇతర బ్యాంకుల నుండి కూడా వారివారి ఇన్సూరెన్స్ పథకాలు వర్తిస్తాయన్నారు. కాబట్టి ప్రతి ఉద్యోగి తమ బ్యాంకు అకౌంట్ ను కార్పోరేట్ శాలరీ అకౌంట్' గా తక్షణమే మార్చుకోవాలని, తద్వారా ఇన్సూరెన్స్ పథకాల వర్తింపు కు అర్హత పొందాలని సూచించారు. అంతే కాక కార్పోరేట్ శాలరీ అకౌంటుగా మార్చుకోవడం వల్ల మరికొన్ని సౌకర్యాలు, రాయితీలు కూడా ఉన్నాయన్నారు. జీరో బ్యాలెన్స్ సాకర్యం, ఇంటి రుణం, వాహన రుణం, పర్సనల్ లోన్ తీసుకున్నప్పుడు ప్రాసెసింగ్ ఫీజులో రాయితీలు ఉంటాయి. ఉచిత చెక్కు బుక్కు, తత్కాలిక ఓవర్ డ్రాఫ్టు, లాకర్స్ చార్జీలలో రాయితీలు తదితర అనేక సౌకర్యాలు కూడా ఉన్నాయి. ఈ సమావేశంలో డిజిఎం పర్సనల్ లు కె. శ్రీనివాసరావు, జివి కిరణ్ కుమార్, పిఎం శ్రీ ముకుంద సత్యనారాయణ, సీనియర్ పిఓలు శివ కుమార్, సుశీల్ కుమార్, పివి సత్యనారాయణ, ఏఓ రామారావు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





శ్రీశైలం ఘటనపై ఎంపీ నామ

# తీవ్ర దిగ్భ్రాంతి

- ఘటనపై పూర్తి స్థాయిలో అరా
- మెరుగైన వైద్యం అందించాలని అధికారులను కోరిన నామ
- క్షతగాత్రులతో మాట్లాడి, ఓదార్పు

3



# పల్లె దవాఖానలతో ప్రజల చెంతకే వైద్యం

- పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు భారం తగ్గుతుంది
- పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

3

# జూన్ 10న జాతీయ లోక్ అదాలత్

- ఎక్కువ కేసుల పరిష్కారం కోసం కృషి చేయాలి
- ప్రమాద బాధితుల కేసులలో కక్షిదారులకు న్యాయం జరగాలి
- లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి
- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి



**శామ్, మే06(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో జూన్ 10న జరిగే జాతీయ అదాలత్ లో ఎక్కువ కేసుల పరిష్కారం కోసం కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి శనివారం కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు తమ కేసులను లోక్ అదాలత్‌లో రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. మోటార్ వాహన ప్రమాద బాదితుల కేసులలో కక్షిదారులకు న్యాయం జరగాలని సూచించారు. లోక్ అదాలత్‌లో రాజీపడటం వలన కక్షిదారులకు సమయము, డబ్బు వృధా కాజాలదని తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీ వారిగా పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని న్యాయమూర్తి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి.రామారావు, కొత్తగూడెం బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఆర్.రామారావు,ఇన్సూరెన్స్ కు సంబంధించి సీనియర్ న్యాయవాదులు కొత్తపల్లి రామారావు, గాదే రామచంద్ర రెడ్డి, రావి విజయ్ కుమార్, అంబటి రమేష్, బాగం మాధవరావు, కిషన్ రావు, జీవీకే మనోహర్ రావు, ఎజీపీ బాబు రావు, ఎస్ చెన్నారెడ్డి, న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెని మేనేజర్ బి.శివ ప్రసాద్, నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ మేనేజర్ డి.రామకృష్ణ, జిల్లా ఆర్టిసి స్టాండింగ్ కౌన్సిల్ రాజమల్లు పాల్గొన్నారు.



## వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం

# అధిక ప్రాధాన్యత

- రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- సిసిఎక్స్ స్టేక్ హెూల్డర్స్ రైతుల సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్




**శామ్, మే06(కెరటం ప్రతినిధి)**

వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం జానంపేట గ్రామంలోని రైతు వేదిక నందు సీసీఎక్స్ స్టేక్ హెూల్డర్స్ రైతుల సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలిత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని ఆయన అన్నారు. సీఎం కేసీఆర్ రైతులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. రైతులందరూ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారని అన్నారు. రైతుల సంక్షేమం గురించి రైతుబంధు రైతు బీమా 24 గంటల ఉచిత విద్యుత్ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్‌కి అన్ని వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుండగా రైతుల కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు.






## 50 రోజుకు చేరిన భట్టి పాదయాత్ర

### శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

**శామ్, మే06(కెరటం ప్రతినిధి)**

సీఎల్పీ నేత భట్టి విక్రమామార్క పాదయాత్ర 50 రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మల్లు భట్టి విక్రమార్కను కలిసిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు ఆయనకు శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం స్థాపన కోసం వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తరహాలో భట్టి పాదయాత్ర కొనసాగుతోందని, ఆయన చేస్తున్న పాదయాత్రకు కాంగ్రెస్ శ్రేణులు, ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ భట్టి ముందుకెళు న్నారని రేవంత్, భట్టి పాదయాత్రలతో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల్లో, నూతనోత్సహం నెలకొందన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్రకు కొనసాగింపుగా భట్టి విక్రమార్క పాదయాత్ర కొనసాగిస్తున్నారు. వచ్చే ఎన్నికలే టార్గెట్‌గా పాదయాత్ర చేస్తూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు భట్టి కంకణం కట్టుకున్నారని ఆయన పాదయాత్రలతో హస్తం క్యాడర్‌లో కాస్త జోష్ కనిపిస్తోంది. నేతలు, కార్యకర్తలు కూడా ఈ పాదయాత్రలతో యాక్టివ్ అయ్యారని తెలిపారు. సాయంత్రం పాదయాత్ర బీబీనగర్ మండలం గుర్రాలదండి నుండి పోచం పల్లి వరకు భట్టి అడుగులో అడుగు వేసి నడవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుజాత నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, యువజన కాంగ్రెస్ నాయకులు తేజావత్.సాయి పాల్గొన్నారు.





## నిరుద్యోగ యువ గర్జన జయప్రదం చేయాలి

### కాంగ్రెస్ శ్రేణులు, నిరుద్యోగ యువత హాజరు కావాలి

### జిల్లా మహిళ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న

**శామ్, మే06(కెరటం ప్రతినిధి)**

నిరుద్యోగులకు భరోసా కల్పించే విధంగా కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ఈ నెల 8వ తేదీ నిరుద్యోగ యువ గర్జన జయప్రదం చేయాలని, ఈ సభకు కాంగ్రెస్ శ్రేణులు, నిరుద్యోగ యువత హాజరు కావాలి అని జిల్లా మహిళ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న పిలుపునిచ్చారు. లక్ష్మీదేవి పల్లి మండలం పరిధిలో జరిగిన మహిళా కాంగ్రెస్ సమావేశంలో పాల్గొని ఆమె మాట్లాడారు. ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ ప్రియాంక గాంధీ సభకు హాజరై నిరుద్యోగుల కొరకు నిరుద్యోగ డిక్లరేషన్ ప్రకటిస్తారని తెలియజేశారు. ఈ డిక్లరేషన్ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే నిరుద్యోగులకు అమలు చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకులు జిల్లా కాంగ్రెస్ శ్రేణులు, నిరుద్యోగ యువకులు తేదీ జరగబోయే నిరుద్యోగ యువ గర్జనకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు లక్ష్మి, జిల్లా మహిళా కాంగ్రెస్ సెక్రెటరీ సరోజ, లక్ష్మీదేవిపల్లి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజేశ్వరి, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, మహిళా కాంగ్రెస్ నాయకురాలు పాల్గొన్నారు.

## పల్లె దవాఖానలతో

# ప్రజల చెంతకే వైద్యం

- పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు భారం తగ్గుతుంది
- పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- ఉప్పాక గ్రామంలో పల్లె దవాఖానను ప్రారంభించిన ప్రభుత్వ విప్ రేగా



**శామ్, మే06(కెరటం ప్రతినిధి)**

పల్లె దవాఖానలతో ప్రజల చెంతకే వైద్యం అందుతుందని, పల్లె దవాఖాన ద్వారా ప్రజలకు భారం తగ్గుతుందని, పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఉప్పాక గ్రామంలో సుమారు 14 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించుకున్న పల్లె దవాఖానను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె దవాఖానల ఏర్పాటుతో గ్రామీణ ప్రాంతాల ప్రజలపై ఆర్థిక భారం తగ్గిపోతుంది అన్నారు. గ్రామంలో పల్లె దవాఖానల ఏర్పాటు వల్ల వైద్యపరంగా గ్రామ ప్రజలకు ఇబ్బందులు తొలగిపోతాయని గుర్తు చేశారు. నగరాలకు వెళ్లి కార్పొరేట్ హాస్పిటల్ లో నందు వైద్యం కోసం లక్షలు ఖర్చు పెట్టే భారం తగ్గుతుంది అన్నారు. ఈ పల్లె దవాఖానలతో ఉచితంగా వైద్య పరీక్షలు అదే స్థాయిలో మందులు చేస్తామన్నారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడం తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వ లక్ష్యమని సీఎం కేసీఆర్ నేతృత్వంలో ప్రభుత్వ పల్లె దవాఖానలో ప్రైవేట్ దవాఖానల కంటే మెరుగైన వైద్యం అందిస్తున్నామని అన్నారు. సీఎం కేసీఆర్ వైద్య రంగానికి అధిక నిధులు కేటాయిస్తూ ప్రాధాన్యత ఇస్తున్నారని నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక ఎంపీపీ గుమ్మడి గాంధీ, పల్లె దవాఖాన వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముఖ్య శ్రేణులు, ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.








## శ్రీశైలం ఘటనపై

# ఎంపీ నామ తీవ్ర దిగ్భ్రాంతి

- ఘటనపై పూర్తి స్థాయిలో అరా
- మెరుగైన వైద్యం అందించాలని అధికారులను కోరిన నామ
- క్షతగాత్రులతో ఫోన్‌లో మాట్లాడి, ఓదార్పు

**శామ్, మే06(కెరటం ప్రతినిధి)**



శ్రీశైలం ఘాట్ రోడ్డులో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో భద్రాద్రి కొత్త గూడెం జిల్లా చంద్రుగొండకు చెందిన భక్తులు తీవ్రంగా గాయపడడం పట్ల బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చంద్రుగొండకు చెందిన భక్తులు శనివారం శ్రీశైలం మల్లన్న దర్శనానికి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో వెళ్తుండగా శ్రీశైలం ఘాట్ రోడ్డులో చిన్నారుట్ల మూలమలుపు వద్ద బస్సు అదుపు తప్పి బోల్తా పడిన విషయం తెలియగానే నామ నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే అక్కడి జిల్లా అధికారులకు హుటాహుటిన ఫోన్ చేసి, సంఘ టన గురించిన సమగ్ర సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఘటనపై పూర్తి స్థాయిలో ఆరా తీయడమే కాకుండా వైద్య సేవలు పై వైద్యాధికారులను అప్రమత్తం చేశారు. క్షత గాత్రులకు మెరుగైన తక్షణ వైద్యం అందించాలని నంద్యాల జిల్లా వైద్యాధికారులను కోరారు. మెరుగైన వైద్యం, చికిత్స, బాధితులకు సాయం గురించి వైద్యాధికారులతోను, అధికార యంత్రాంగంతోనూ మాట్లాడారు. క్షతగా త్రులను దగ్గరుండి ఆదుకోవాలని అధికారులను నామ నాగేశ్వర రావు కోరారు. దేవస్థానం ఆస్పత్రి, సున్నిపెంట ఆస్పత్రిలో క్షతగాత్రులకు చికిత్స అందిస్తున్న డాక్టర్లు బృందంతోను, పోలీస్ అధికారులతోను, స్థానిక ఎమ్మార్వోతోను, క్షత గాత్రులతోను నామ మాట్లా డారు. ధైర్యంగా ఉండాలని నామ క్షతగాత్రులను ఓదార్చారు. అంతేకా కుండా ఘటన గురించిన సంపూర్ణ సమాచారాన్ని చంద్రు గొండ మండల బీఆర్ ఎస్ అద్యక్షులు దారా బాబుకు తెలియజేసి, అప్రమత్తం చేశారు నామ నాగేశ్వరరావు.



## గిరిజన కుటుంబాలకు
## సోలార్ టార్చ్ లైట్స్ అందజేత

### కుటుంబాలకు వెలుగునిచ్చిన హ్యాపీ టూ హెల్ప్ యూ ఫౌండేషన్

**శామ్, మే06(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ముల్కలపల్లి మండలం ముల్కలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కోమరంభీం కాలనీ అనే గిరినజన గ్రామాల్లో నివసిస్తున్న కుటుంబాలకు మిషన్ ఫర్ ట్రైబ్స్ అనే కార్యక్రమంలో భాగంగా జాన్ ప్రణీత్ పుట్టినరోజు సందర్బంగా సోలార్ టార్చ్ లైట్స్, దుస్తులు, పిల్లలకి పలకలు బలపలు మరియు స్నాక్స్ అందించడం జరిగింది. గత 25 సంవత్సరాలుగా ఆ ప్రాంతంలో నివసిస్తున్న కొన్ని కుటుంబాలకు విద్యుత్ లేక చీకటిలో ఆ కుటుంబాలు ఇబ్బందులు పడ్తున్నారు అని ఫౌండేషన్ సభ్యులు తెలుసుకొని ప్రవీణ్ నీరజ సహాయంతో ఆ గ్రామ ప్రజలకు సోలార్ టార్చ్ లైట్స్, దుస్తులు ,పలకలు, బలపలు, స్నాక్స్ అందించడం జరిగింది. భవిష్యత్తులో అనేక సహాయంసహకారాలు అందిస్తాం అని ఆ గ్రామ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రవీణ్, నీరజ, రేవంత్, జాన్ ప్రణీత్, బ్యూలకి మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రేవంత్ ,భార్గవ, వినయ్ ,లేంటిల్ ,నవీన్,కళ్యాణ్, బ్యూల,సునీల్,సాయి, చందు తదితరులు పాల్గొన్నారు.

# యువ సంఘర్షణ సభను విజయవంతం చేయండి

- యువతకు భరోసానిచ్చేందుకు సభ ఏర్పాటు
- ముఖ్య అతిథిగా హాజరుకానున్న ప్రియాంక గాంధీ
- టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు
- క్యాంపు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం
- వేలాదిగా తరలిరావాలని పోట్ల పిలుపు

**టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు**





**శామ్, మే06(కెరటం ప్రతినిధి)**

యువ సంఘర్షణ సభను విజయవంతం చేయాలని, యువతకు భరోసానిచ్చేందుకు సభను కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేస్తోందని, ఈ సభకు ముఖ్య అతిథిగా ప్రియాంక గాంధీ హాజరుకానున్నారని టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలంలోని క్యాంపు కార్యాలయంలో కొత్తగూడెం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. మే 8వ తారీకు సరూర్నగర్ స్టేడియంలో జరగబోవు యువ సంఘర్షణ సభను విజయవంతం చేయండి అని పిలుపునిచ్చిన టీపీసీసీ ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరావు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ తెచ్చుకున్నది రాష్ట్రంలోని యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు దొరుకుతాయని కానీ నేడు రాష్ట్రంలో పేపర్ కేజీలు, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటాలు వికృత పద్ధతుల్లో విద్యార్థులను ఇబ్బందులు పెడుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ రేపు సోమవారం రోజున సరూర్ నగర్ మైదానంలో జరగబోవు యువ సంఘర్షణ సభకు ప్రియాంక గాంధీ విచ్చేయుచున్న సందర్భంలో రాష్ట్రంలో ఉన్న యువతకు భరోసానిచ్చేటు వంటి కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ చేపట్టింది కావున కొత్తగూడెం నియోజకవర్గ నుండి పెద్ద ఎత్తున నిరుద్యోగ యువకులు విద్యార్థులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు హైదరాబాద్ తరలి రావా లని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ జేబి శౌరీ, కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు ఎండీ గౌస్ ఉద్దీన్, పాల్వంచ పట్టణ అధ్యక్షులు బట్టు మురళి, పాల్వంచ మండల అధ్యక్షులు గద్దల రమేష్, ఓబీసీ జిల్లా నాయకులు అల్లాడి నరసింహారావు, జిల్లా విద్యార్థి నాయకుడు అజ్మీరా సురేష్ నాయక్, కాపా శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏలూరి రాందాస్, రామగిరి లక్ష్మణ చారి, జయ ప్రకాష్, బట్టు వెంకట్, హెచ్ మధు,సంగు యాలాద్రి, ఉస్మాన్, గిరి ప్రసాద్, కొంటె శ్రీను, గూగులోత్ మనోజ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**గ్రామ గ్రామాన కాంగ్రెస్.. కార్యకర్తలకు పోట్ల దిశానిర్దేశం..**

కొత్తగూడెం నియోజకవర్గం లక్ష్మీదేవి పల్లి మండలం కలవాతండా గ్రామం కాంగ్రెస్ నాయకుడు అజ్మీరా కిషన్ అధ్యక్షతన గ్రామ నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి టిపిసిసి ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరావు పాల్గొని నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోవు రోజుల కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల వల్ల పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ జేబి శౌరీ, కొత్తగూడెం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్,పాల్వంచ పట్టణ అధ్యక్షులు బట్టు మురళి, ఓబీసీ జిల్లా నాయకులు అల్లాడి నరసింహారావు,జిల్లా విద్యార్థి నాయకుడు అజ్మీరా సురేష్ నాయక్, కాపా శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బట్టు వెంకట్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన పోట్ల**

కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ మండలం రెడ్డిగూడెం గ్రామంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన శ్రీనివాస్ రెడ్డి సతీమణినీ పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ టిపిసిసి ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరావు గారు వారితో పాటు ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు రాష్ట్ర, ఎస్సీ సెల్ కన్వీనర్ జేబి శౌరీ, కొత్తగూడెం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్,పాల్వంచ పట్టణ అధ్యక్షులు బట్టు మురళి, జొన్నలగడ్డ కోటేశ్వరరావు, ఓబీసీ జిల్లా నాయకులు అల్లాడి నరసింహారావు,జిల్లా విద్యార్థి నాయకుడు అజ్మీరా సురేష్ నాయక్, కాపా శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బట్టు వెంకట్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





### కొత్తగూడెం నియోజకవర్గం మాల మహానాడు

## మహిళా అధ్యక్షురాలుగా బెజ్జం స్వర్ణలత

**శామ్, మే06(కెరటం ప్రతినిధి)**



మాల మహానాడు కొత్తగూడెం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలుగా బెజ్జం స్వర్ణలతను నియమించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం నియోజకవర్గంలో నియోజకవర్గ మహిళా మాల మహానాడు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు అధ్యక్షులు పూల. రవీందర్ మహిళా నాయకురాలను ఉద్దేశించి మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో మహిళా మాల మహానాడు బలోపేతానికి కృషి చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా బెజ్జం.స్వర్ణలతని కొత్తగూడెం నియోజకవర్గ మహిళా మాల మహానాడు అధ్యక్షురాలుగా నియమిస్తూ నియామక పత్రం అందజేయ డం జరిగింది. ఈ సందర్భంగా బెజ్జం .స్వర్ణలత మాట్లాడుతూ కొత్తగూడెం నియోజక వర్గంలో మహిళా మాల మహా నాడు బలోపేతానికి, డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తానని, తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు ఇచ్చిన జిల్లా అధ్యక్షులు పూల రవీందర్‌కి, మహిళా అధ్యక్షురాలు బడకల. పుష్పలతకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు గంధం. కల్పన కుంచే .లావణ్య, రెంటపల్లి. మాధవి లత, వసుంధర, జయమ్మ తదితర మాల మహానాడు నాయకురాలు పాల్గొన్నారు.

## రాజ్యాధికారం దక్కే వరకు విశ్రమించొద్దు

**బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

**శామ్, మే06(కెరటం ప్రతినిధి)**

బహుజనుల చూపు సింహాసనం వైపు చూడాల్సిన సమయం ఆసన్నమైందని, రాజ్యాధికారం దక్కే వరకు విశ్రమించొద్దని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. శనివారం పార్టీ కార్యాలయం వద్ద పలువురు బీఎస్పీ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి బీఎస్పీని చేరువ చేద్దామని అందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. బూటకపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేట్ పరం చేస్తూ రిజర్వేషన్లు ఎత్తివేసే కుట్రలు చేస్తుందని, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగస్తులకు ఒకటవ తేదీన జీతాలు కూడా ఇవ్వాలేని అసమర్థ స్థితిలో ప్రజా వ్యతిరేక పాలనను సాగిస్తున్నాయని



దుయ్యబట్టారు. ఆధిపత్య కులాల పాలనతో ప్రజలు విసిగిపోయారని, చిన్న చిన్న రాయితీలు, సబ్సిడీలు ఇచ్చి బహుజన సమాజాన్ని బానిసలుగా మార్చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఎస్పీకి పట్టం కట్టడం ద్వారా వారికి న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాయం శారద,బండ సంజీవ్, గుమ్మడి లక్ష్మి, కంగల రాములు, తునికిపాటి బ్రహ్మాచారి, పోగుల యాకూబ్, పోగుల అశోక్, బండ కృష్ణవేణి, బండ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.